ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

వాంకిడి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నవేగూడ గ్రామ పంచాయతీలో చేపడుతున్న నీటి కుంట పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో కొలతల ప్రకాం రోజు వారీగా పని చేస్తే గరిష్ట వేతనం రోజుకు రూ.300 వస్తాయని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా కూలీలు ఉదయమే వచ్చి పని చేయాని సూచించారు. అనంతరం నర్సరీని సందర్శించారు. ఆయన వెంట ఏపీవో శ్రావణ్, ఈసీ మోసిన్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


నేటి నుంచి సేవాలాల్ దీక్షలు

లింగాపూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ఏటా శివరాత్రి నుంచి శ్రీరామనవమి వరకు 41 రోజుల పాటు దీక్షలు కొనసాగుతాయి. దీంతో తండాల్లో ఆధ్యాత్మిక సందడి ఉంటుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం కొత్తపల్లి లో గల బంజారాల దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో దీక్షలను ఆచ రిస్తారు. 41,21,11 రోజుల పాటు దీక్షలు స్వీకరిస్తారు. దీక్ష తీసుకున్న వారు ఒక్క సారే భో జనం చేస్తారు. శ్రీరామనవమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలు విరమిస్తారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెంచికలపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లూరు గ్రామానికి చెందిన మూల మటం రాజమొగిలి గురుస్వామి భార్య రేణుక రెండో రోజుల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మాజీ, సత్యనారాయణ, రాజేశ్వర్, వెంకన్న, నగేష్, మధుకర్, ప్రభాకర్, పురుషోత్తం పాల్గొన్నారు.

తేలిన లెక్క



జిల్లాలో సాగులో లేని భూములు 2,407 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా పథకం సాగు భూములకు మాత్రమే వర్తించేలా నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీ లించి, సాగుకు యోగ్యం కాని భూములను గుర్తిం చారు.

- సాగులో లేని భూమి 2,407 ఎకరాలు
- జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారుల సర్వే
- సాగు భూములకే 'రైతు భరోసా'

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పంటల సాగులో రైతులకు ఆర్థికంగా చేయూత నందించేందుకు రైతుభరోసా పథకం కింద పెట్టుబడి సాయం అం దిస్తోంది.

గత ప్రభుత్వం ధరణిలో నమోదు చేసిన భూములన్నింటికీ రైతుబంధు పథకం అమలు చేసింది. సాగుకు యోగ్యంగా లేని భూముల యాజమానుల సైతం రైతుబంధు ద్వారా లబ్ధి పొం దారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యం గా ఉన్న భూములకు మాత్రమే రైతుభరోసా పథకం అమలు చేస్తామని స్పష్టం చేసింది. అధికారులు వివరాలు తేల్చాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి సాగుకు యోగ్యం గా లేని భూముల లెక్క తేల్చారు. జిల్లా వ్యాప్తంగా 2,407 ఎకరాలను గుర్తించారు. దీంతో ప్రభు త్వానికి రూ. 2 కోట్లకు పైగా నిధులు మిగిలినట్లు చెబుతున్నారు. గత ఆరేళ్లగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయంలో సాగుకు యోగ్యం కానీ భూములకు చెల్లించిన రైతుబంధుతో అప్పటి ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లింది.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలో గతంలో అధికారుల లెక్కల ప్రకారం మొత్తం 3,90,356 ఎకరాలు సాగులో ఉన్నట్లు చెప్పారు. దీంతో ఆ లెక్కల ప్రకారమే రైతుబంధు పథకంలో భాగంగా అప్పటి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందులో అనర్హులు ఉన్నట్లు భావించి అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించింది. ఇందులో 2,407 ఎకరాల భూమి సాగుకు యోగ్యంగా లేనట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం జిల్లాలో 3,87,949 ఎకరాల భూమి సాగవుతున్నట్లు అధికారుల గణాంకాలను బట్టి తెలుస్తోంది. గత ప్రభుత్వం ఎకరానికి సీజన్‌కు రూ. 5 వేలు మాత్రమే చెల్లించగా ప్రస్తుత ప్రభు త్వం ఎకరానికి రూ. 6 వేలు చెల్లిస్తుంది. కాగా జిల్లాలో 3,87,949 ఎకరాలకు రూ. 200 కోట్లకు పైగా రైతు భరోసా అందాల్సి ఉంది. కాగా కొంతమంది రైతుల భూముల్లో ప్రభుత్వ అనుమతులు లేని వెంచర్లు వేసినప్పటికీ ధరణిలో మాత్రం వ్యవసాయ భూమిగానే చూపు తోంది. ప్రాజెక్టులో ముంపుకు గురై అవార్డు అయిన భూములు సైతం రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూములు సైతం రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూములు, రోడ్లు, ఇతర అవసరాల కోసం సేకరించిన భూములు వ్యవసాయ భూములుగానే రెవెన్యూ రికార్డులో ఉన్నాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అలాంటి భూములకు సైతం రైతుబంధు అందించింది. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు స్థానంలో రైతుభరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ఎకరానికి రూ. 6వేలు ఇవ్వనున్నట్లు ప్రకటిం చింది. ఈ నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించింది. దీంతో జిల్లాలో 2407 ఎకరాల భూమి గుర్తించారు.



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

క్షేత్ర స్థాయిలో సర్వే చేశాం.

- శ్రీనివాస్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి



ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సర్వే చేశారు. జిల్లాలో సాగుకు యోగ్యంగాలేని భూములు 2,407 ఎకరాలు ఉన్నట్లు గుర్తించాం. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా అందేలా ప్రభుత్వానికి నివేదికలు పంపించాం.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం నిర్వహించనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ సామగ్రి పోలింగ్ స్టేషన్‌లలో వసతుల ఏర్పాటుపై దృష్టి సారించారు. బుధవారం జిల్లా కేంద్రంతో పాటు కాగజ్‌నగర్‌లో పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో మొత్తం 6,607 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 2,315 మంది పట్టభద్రులు ఉ న్నారు. ఇందులో పురుషులు 1,689, స్త్రీలు 626 మంది ఉన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 184 మంది ఉండగా వీరిలో పురుషులు 126, స్త్రీలు 58 మంది ఉన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో 3822 మంది పట్టభద్రులు ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 2,608 మంది పురుషులు, 1,214 మంది స్త్రీలు ఉన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 286 మంది ఉండగా ఇందులో పురుషులు 199 మంది, స్త్రీలు 87 మంది ఉన్నారు.

ఎన్నికల విధుల్లో 250 మంది సిబ్బంది

ఎన్నికల విధుల్లో మొత్తం 250 మంది సిబ్బందిని నియమించారు. జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎనిమిది, సిర్పూర్ నియోజకవర్గంలో తొమ్మిది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్‌లో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మంగళవారం సాయంత్రం మూసివేశారు. జిల్లాలో 48 గంటల ముందు నుంచి మద్యం దుకాణాలను మూసి ఉంచాలని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



వాంకిడిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మట్లాడుతూ పోలింగ్ రోజు ఓటర్ల సౌకర్యం కోసం పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, షామియానా, మూత్రశాలలు, వెలుతురు, ఫ్యాన్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రియాజ్ అలీకి సూచించారు. ఆయన వెంట సీఐ సత్యానారాయణ, ఎస్సై ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు నటరాజ్ ఉన్నారు.

లోవోల్టేజీ తలెత్తకుండా చర్యలు



కౌటాలలో నిర్మిస్తున్న సబ్ స్టేషన్

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు లోవోల్టేజీలో ఇబ్బందులు పడకుండా మెరుగైన విద్యుత్ సర ఫరాకు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ ఆర్ శేషరావు అన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడా రు. ఆసిఫాబాద్ సర్కిల్ సిర్పూర్ కాగజ్‌నగర్ డివిజన్‌లోని కౌటాలలో 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తైందన్నారు. వారం రోజులలో ప్రజలకు అందుబాటులో వస్తుందని తెలిపారు. టీజీ ట్రాన్స్కో రూ.31.19 కోట్ల ఖర్చుతో సబ్ స్టేషన్ పనులు చేపట్టామని చెప్పారు. 165 టవర్‌లు, 43.2 కిలో మీటర్ల మేర లైన్లు, 10/16 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో చింతలమా నేపల్లి, బెజ్జూరు, కౌటాల, సిర్పూర్(టి) మండలాల ప్రజలకు విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. లోవోల్టేజీ సమస్యలు ఉండవన్నారు. కౌటాల సబ్ స్టేషన్ నుంచి 33/11 కేవీ, 8 సబ్ స్టేషన్ ద్వారా 104 గ్రామాల ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. గతంలో ఈసుగాం 132 సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అటవీ ప్రాంతం నుంచి ఉండడంతో అంతరాయం ఉండేదని ఇప్పుడు కౌటాల సబ్ స్టేషన్ అందుబాటులోకి రావడంతో అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని ఎస్ఈ వివరించారు.

పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు

● డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల అధికారంలో ఉండి ఎం చేశారని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు ప్రశ్నించారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం మల్లన్న సమీపంలో ఇరుకు వంతెన వద్ద బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు వంతెన ఆ నాయకులకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన వారిని కాపాడాల్సింది పోయి ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నట్లు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. సొరంగంలో గల్లంతైన వారిని కాపాడేందుకు మంత్రులు, అధికారులు రేయింబవళ్లు కష్టపడుతూ సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. గత ప్రభుత్వమే ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పట్టించుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ కేవలం ప్రొసిడింగ్‌లు చూపుతూ కాలయాపన చేస్తుందనడం సరికాదని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పనులు ప్రారంభించలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిశాక మంజూరైన పనులను రెండు నెలల్లోగా పూర్తి చేస్తామన్నారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ తన స్థాయికి తగ్గట్లు మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేదిలేదని తెలిపారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రవళిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, నాయకులు అనిల్‌గౌడ్, మునీర్ అహ్మద్, రాజేంద్రకుమారి, అసద్, బాబురావు, కలీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు

రుణాలు సకాలంలో చెల్లించాలి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల మహి ళలు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకులకు చెల్లించాలని ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్‌బీఐ మేనేజర్ నూతన్‌రెడ్డి, అన్నారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఈసుగాం శివమల్లన్న జాతరలో స్థలాల కేటాయింపులో సంబంధిత కాంట్రాక్టర్ తుషార్ వ్యవహరించిన తీరుపై మంగళవారం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ తుషార్ చిరు వ్యాపారులకు స్థలాన్ని కేటాయింపులో నిబంధనల ప్రకారం గజానికి రూ.600 తీసుకోవాల్సి ఉండగా, ఏకంగా రూ.1000 నుంచి రూ.1200 తీసుకున్నట్లు బీజేపీ నాయకులు సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయమై ఈవో వేణుగోపాల్ గుప్తాను వివరణ కోరగా, సదరు కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో డబ్బులు తీసుకుంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ కాంట్రాక్టర్‌ను మందలించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

రెబ్బెన, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ రాంమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నిర్వహించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకుఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

రైతు సమస్యలపై పట్టింపు కరువు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

సిర్పూర్(టి), ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు సమస్యలపై పట్టింపు కరువైందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిన్నింగ్ మిల్లును మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సీసీఐ అధికారులు సర్వర్ డౌన్ పేరిట కొనుగోలు చేపట్టకుండా ఆలస్యం చేస్తోందని చెప్పారు. దీంతో రైతులు దళారులకు పంట విక్రయిస్తూ మద్దతు ధర కోల్పోతున్నారని అన్నారు. మార్చి 15 వరకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు సీసీఐ కొనుగోళ్లపై సీబీఐచేత విచారణ జరిపించాలని డిమాం డ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యేకు రైతుల సమస్యలపై పట్టింపు లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల వద్ద మిగిలి ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ఆయన వెంట నాయ కులు శ్యాంరావు, అస్లాంబీన్ అబ్దుల్లా, షేక్ చాంద్, లక్ష్మణ్, వాయిస్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి



పెంచికలపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

పెంచికలపేట, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లి, బొంబాయి గూడ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. విద్యావేత్త నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, కృష్ణ, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, రాజన్న, సదాశివ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని కిరిడి, ఇందాని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, గణేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ప్రచారం

వాంకిడి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలో మగళవారం బీజేవైఎం నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుచిత్, అక్షయ్, నాగరాజు, దుర్గాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు పరిశీలన

వాంకిడి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని చికిలి నదీ తీరాన బుధవారం నిర్వహించే జాతర ఏర్పాట్లను మంగళవారం ఏఎస్పీ చిత్తరంజన్ పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్‌ను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్ తెలిపారు.

పరీక్షల సమయం..ఆరోగ్యం పదిలం

వాంకిడి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో 2,168 మంది విద్యార్థులు పది పరీక్షలుకు హాజరుకానున్నారు. పరీక్షలు సమీపిస్తున్న కొద్దీ తల్లిదండ్రుల్లోనూ ఆందోళన మొదలవుతోంది. తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో పదిలో ఉత్తమ ఫలితాలను సాధించడంపై దృష్టి కేంద్రీకరించే విద్యార్థులు ఆహారం తీసుకోవటంలో నిర్లక్ష్యం వహిస్తారు. దీంతో చదువుపై ఆసక్తి తగ్గిపోయి లక్ష్యం నీరుగారిపోయే ప్రమాదముంది. పరీక్షల సమయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఒత్తిడికి గురికాకుండా సమయానికి ఆహారం తీసుకుంటూ బాగా నిద్రపోతే జ్ఞాపకశక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

తీసుకునే ఆహారం..

- చదివేటప్పుడు ఒత్తిడికి గురికావటంతో కడుపులో మంటవస్తుంది. పండ్ల రసాలు, మజ్జిగతో కూడిన అన్నం తీసుఉంటే బాగుంటుంది.
- క్యారెట్‌ను తినటం వల్ల విటమిన్ ఏ లభించి కళ్లకు మేలు చేకూరుతుంది.
- ఉదయం ఇండ్లీతినటం వల్ల విద్యార్థులకు కార్బోహైడ్రేట్స్ లభించి శక్తిని అందిస్తాయి.
- జామ, అరటి, యాపిల్ వంటి పండ్లను తీసుకోవటం వల్ల జీర్ణవ్యవస్థ చక్కగా పనిచేస్తుంది.
- విద్యార్థులు ఒత్తిడికి గురికావటంతో చెమటలు పడతాయి. ఇలాంటి విద్యార్థులు నీటిని ఎక్కువగా తీసుకుంటే బాగుంటుంది.
- పరీక్షల సమయంలో కొవ్వు పదార్థాలు నూనే వస్తువులు, మాంసాహారాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలి.
- నిద్రపోయే ముందు పాలు తీసుకోవాలి. ఆహారం మితంగా భుజించాలి.

ఆహారంతో పాటు నిద్ర ముఖ్యం..

విద్యార్థులకు పోషకాహారంతో పాటు నిద్ర ముఖ్యం. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు. చదివిన అంశాలు గుర్తు ఉండాలంటే నిద్రకు 7-8 గంటలు కేటాయించాలి. ఇడ్లీ, పెరుగు అన్నం, అరటిపండు, క్యారెట్, పాలు, నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి.

- వినోద్, వైద్యాధికారి

కోతలు లేకుండా విద్యుత్ సరఫరా

అంజల్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ



ఆంధ్రజ్యోతి: విద్యుత్ కోతల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఏఈ: కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యుల్ లైన్ల మరమ్మతుల కారణంగా కొన్ని గ్రామాల్లో ముందస్తుగా ప్రకటించి సరఫరా నిలిపి వేస్తున్నాం. అప్రకటిత కోతలు విధించడం లేదు.

ఆంధ్రజ్యోతి: ఇటీవల తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి కారణం ఏమిటి?

ఏఈ: కౌటాలలో 133/11 కేవీ సబ్‌స్టేషన్ పనులు కొనసాగుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదారులకు విద్యుత్ నిలిపివేతల సమయాన్ని ముందే తెలియజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాలకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఏఈ: వేసవిలో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్నాం. వినియో గదారులకు మెరుగైన విద్యుత్ అందిచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.

- బెజ్జూరు,(ఆంధ్రజ్యోతి)

నాటు సారా పట్టివేత

దహెగాం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మర్రిపల్లి గ్రామంలో పది లీటర్ల నాటు సారా పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై మర్రిపల్లికి చెందిన జర్పుల అలు తరలిస్తున్న 10 లీటర్ల నాటు సారా పట్టుకున్నామని చెప్పారు. అలుపై కేసు నమోదు చేశామని తెలిపారు.



సాగు నీటి గోస

- మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు మరమ్మతులు కరువు
- పిచ్చి మొక్కలతో నిండిపోయిన కాల్వలు
- యాసంగిలో 600 ఎకరాలకు నీరందని దుస్థితి
- ఆందోళనలో అన్నదాతలు

బెజ్జూరు, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని రైతులు సాగు నీటికి గోస పడుతున్నారు. మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో బెజ్జూరు, ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్ గ్రామాల పరిధిలో సుమారు 600 ఎకరాల్లో పంటలు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆనకట్ట పరిధిలో నీరు కొండల్లో నుంచి ఉబికి వస్తున్నా కాలువల్లో పూడిక చెత్తాచెదారం పేరుకుపోయి చివరి వరకు సాగు నీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు.

బీజం వేసిన నిజాం రాజు..

బెజ్జూరు మండల కేంద్రంలోని ఐదు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఉబికి వస్తున్న జలాలు వృథాగా పోతున్న విషయాన్ని అప్పటి నిజాం రాజు 1903లో గుర్తించారు. ఈ ప్రాంతానికి వేటకు వచ్చిన నిజాం రాజు అటవీ ప్రాంతంలో ఊట్ల ప్రాంతం నుంచి ఉబికి వస్తున్న జలాలను ఒడిసి పట్టి సాగునీటికి నీరు అందించి రైతుల పంటలు సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు పునాది వేశారు. ఆనకట్ట పూర్తి చేసిన కాలంలో సుమారు 800ఎకరాలకు సాగు నీరు అందింది.

ఆయకట్టు కింద బెజ్జూరు, ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్ గ్రామాల రైతులు పంటలు సాగు చేసుకున్నారు. అనంతరం ఆనకట్ట ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. పంటలకు వెళ్లే కాల్వల్లోనూ చెత్తాచెదారం, పూడిక నిండిపోయింది. దీంతో క్రమంగా దీని ఆయకట్టు విస్తీర్ణం పూర్తిగా తగ్గుతూ వచ్చింది. వానాకాలంలో వర్షం నీరు, కాల్వల నీరుతో పూర్తి స్థాయిలో సాగవుతున్నా యాసంగి పంటకు చివరి భూములకు నీరు చేరడం లేదు. దీంతో ఇప్పుడు కేవలం 200 ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతోంది. పాలకులు దీని మరమ్మతులను పట్టించుకోకపోవడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. అప్పట్లో వృథాగా పోతున్న జలాలను సద్వినియోగం చేసుకోవాలన్న తపనతో ఏర్పాటు చేసిన జలాశయాన్ని పాలకులు పట్టించుకోక పోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని రైతులు వాపో తున్నారు.

నెరవేరని ఆశయం..

మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు మరమ్మతులు చేయని కారణంగా నిజాం ఆశయం నెరవేరడం లేదు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర హయాంలో దీని మరమ్మతులు చేపట్టారు. కాలువలు నిర్మించి, మత్తడి కొత్తగా నిర్మించారు. అనంతరం పట్టించుకోక పోవడంతో ఇప్పుడు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం నీటి కాలువలు పూర్తిగా ఇసుకతో నిండి పూడిక పెరిగింది. దీంతో కాలువల నుంచి సాగునీరు అందడం లేదు. మత్తడి కూడా శిథిలావస్థకు చేరడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

మత్తడికి లోపల నీరు నిలిచే చోట కూడా పూర్తిగా ఇసుక నిండిపోయింది. మత్తడి వద్ద ఏర్పాటు చేసిన తలుపులు కూడా శిథిలమయ్యాయి. కొన్ని దశాబ్దాలుగా రెండు పంటలను సాగు చేసి కుటుంబాలను పోషించుకున్న రైతులు ఇప్పుడు అవస్థలు పడుతున్నారు. కొందరు రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా కాలువల నుంచి సాగునీటిని పొలాలకు మళ్లించుకుంటూ పంటలు వేశారు. ఈ యాసంగిలో సుమారు 600 ఎకరాలకు నీరు అందక బీడుగానే వదిలేమని రైతులు చెబుతున్నారు.

ఇసుక మేటలు తొలగిస్తే..

మత్తడి స్ప్రింగ్ ఆనకట్ట కాలువల్లో నిండిన ఇసుకను తొలగిస్తే రైతులకు మేలు కలిగే అవకాశం ఉంది. మత్తడి లోపల నీరు నిల్వ ఉండే చోట పూర్తిగా ఇసుక నిండడంతో సాగు నీరు నిల్వ లేకుండా పోతోంది. కాలువల్లో, మత్తడి లోపల నుంచి ఇసుకను తొలగిస్తే ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరందే అవకాశం ఉంటుందని రైతులు చెబుతన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన తూము



మరమ్మతులు చేపట్టాలి..: కొట్రంగి భీమన్న, రైతు, ఎల్కపల్లి

మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు మరమ్మతులు చేయించాలి. దీని కింద కొన్ని దశాబ్దాలుగా పంటలు సాగు చేసుకుంటున్నాం. ఉబికి వచ్చే జలాలను ఒడిసిపట్టి కాలువలకు, మత్తడికి మరమ్మతులు చేపట్టాలి. దీని కింద గతంలో సుమారు 800 వందల ఎకరాలు సాగయ్యేది. ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే రైతులు ప్రయోజనం ఉంటుంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



రాజేష్(ఫైల్)

కన్నెపల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీగాం గ్రామానికి చెందిన దుర్గం రాజేష్ (29) అనే యువకుడు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్ఐ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం.. వీగాం గ్రామానికి చెందిన దుర్గం రాజేష్ తన సోదరుడు అభిలాష్‌తో కలిసి ద్విచక్రవాహనంపై మల్లీడి గ్రామానికి వెళ్తున్నారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన శ్రావణ్‌కుమార్ తన తండ్రి అంజయ్యతో కలిసి దహెగాం వైపు వెళ్తున్నారు. పోలంపల్లి స్టేజీ వద్ద శ్రావణ్‌కుమార్ వేగంగా వచ్చి రాజేష్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో రాజేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అభిలాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శ్రావణ్‌కుమార్, అంజయ్యలకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కన్నెపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడ్డ అభిలాష్‌ను ఆసుపత్రికి తరలించారు. రాజేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాజేష్ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన రాంటెంకి భానేష్(36) అనే యువకుడ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం.. రాంటెంకి భానేష్ అప్పులపాలయ్యాడు. దీంతో మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుడి భార్య పుష్ప హాస్టల్లో విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్లగా ఇంటి తలుపులు తీయగా మృతుడు ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. అప్పటికే భానేష్ మృతి చెందాడు. అత్త కోట పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాసిపేటలో అప్పుల బాధతో యువకుడు..

కాసిపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన దుర్గం క్రాంతికుమార్ (29)అనే యువకుడు అప్పులబాధ భరించలేక మంగళవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాసిపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం క్రాంతికుమార్ కూలీ పనులు చేసేవాడు. అప్పులు అధికం కావడంతో బాధలు భరించలేక రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడు క్రాంతికుమార్ తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

వాంకిడి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖమన ఎక్స్ రోడ్డు టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మృతుడికి 65 ఏళ్లకు పైన వయస్సు ఉంటుందని చెప్పారు. శవం గుర్తుపట్టని విధంగా ఉందని, సుమారు మూడు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

రంజాన్‌ను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న ఆర్డీవో లోకేశ్వర్‌రావు, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం అధికారులు ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రత పనులు చేపట్టాలని, మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని సూచించారు. ప్రార్థన సమయంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, ఇన్‌చార్జి మైనార్టీ సంక్షేమ శాఖాధికారి రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, మున్సిపల్ కమిషనర్లు, భుజంగరావు, అంజయ్య, తహసీల్దార్ రోహత్‌కుమార్, తహసీల్దార్‌లు, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

మహిళలు అవగాహన పెంచుకోవాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అక్షరాస్యతపై మహిళలు అవగాహన పెంచుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్ జోషి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ బ్రాంచిలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. మహిళలు పొదుపుపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రతీ రూపాయి కూడా ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలన్నారు. అప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జీవన్‌కుమార్, డీపీఎం అన్నాజీ, ఏపీఎం సదానందం, బ్యాంకు సిబ్బంది సంతోష్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి



మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, పక్కన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్

మంచిర్యాలక్రైం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, టీచర్ల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, ఉపాధ్యాయుల అభ్యర్థి మల్క కొమురయ్యలతో పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటే బీజేపీ అభ్యర్థినే గెలిపించాలన్నారు. 9 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, అదే విధంగా 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వీరిద్దరిని విశ్వసించకనే పార్లమెంట్ ఎన్నికల్లో 35శాతం ఓట్లతో 8 ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందన్నారు. నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి దానిని విస్మరించిందన్నారు. పాత నోటిఫికేషన్‌లే తప్ప కొత్త నోటిఫికేషన్‌లు వేయలేదన్నారు. ప్రియాంక గాంధీచేత నిరుద్యోగ పాలసీని ప్రకటించిన ప్పటికి నిరుద్యోగులకు 4వేల భృతి, రూ. 10లక్షల వడ్డీలేని రుణాలు అందించలేదన్నారు.

యువత బీజేపీ వైపే



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న ఎంపీ గొడెం నగేష్, పాల్గొన్న నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్, ప్రసాద్‌గౌడ్, పెంటయ్య

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత బీజేపీవైపే ఉంటుందని, తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందుతారని ఎంపీ గొడెం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ, బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలంతో కలిసి మాట్లాడారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజక వర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య అధిక మెజార్టీతో గెలుపొందుతారని తెలిపారు. విద్యావంతులైన పట్ట భద్రుల ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో మూడు సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్, విజయ్, ప్రసాద్‌గౌడ్, పెంటయ్య పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఎంపీ గొడాం నగేష్ మంగళవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, నాయకులు ఆత్రం బీంరావ్, కెంద్రే సుబోద్, ధర్మెందర్, మడావి నానగోరావ్, అర్జున్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కంపెనీల్లో నిరుద్యోగులకు 70శాతం కేటాయిస్తామని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేకపోవడం వల్లనే ప్రభుత్వానికి గెలిచినా, ఓడిన ఒరిగేదిలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి సభలో వ్యాఖ్యా నించడం హాస్యాస్పదమన్నారు. బీజేపీ వల్లనే 11ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రపంచంలో ఐదో స్థానానికి చేరుకోవడం జరిగిందన్నారు. 2025-26 బడ్జెట్‌లో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక కేటాయింపులు కేటాయించిందన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డిని, మల్క కొమురయ్య, పులి సరోత్తంరెడ్డిలను గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్‌రావు, తుల ఆంజనేయులు, గొమాస శ్రీనివాస్, నగునూరి వెంకటేశ్‌గౌడ్, గుజ్జుల రామకృష్ణారెడ్డి, రావుల రాంనాథ్, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, అమిరిశెట్టి రాజు, పల్లి రాకేశ్, జోగుల శ్రీదేవి పాల్గొన్నారు.

ఈసుగాంలో జాతర ప్రారంభం

- నేడు స్వామి వారి కల్యాణం
- ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం ఈసుగాం శివమల్లన్న జాతర మంగళవారం ప్రారంభమైంది. ఉదయం నాలుగు గంటలకు సుప్రభాతం, ఐదు గంటలకు స్వామి వారికి అభిషేకము, ఆరు గంటలకు సర్వ దర్శనము, 8 గంటల వరకు అర్చన, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం పది గంటలకు ఆలయంలో పుణ్యాహవచన ముహూర్తం, హారతి, మహారతి, ద్వార బంధన కార్యక్రమాలను వేదపండితులు నరహరి శర్మ, సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే బుధవారం ఉద యం రుద్రాభిషేకము, స్వామి వారి కల్యాణ కార్యక్రమం, రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించున్నారు. బుధవారం మహాజాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో చెత్తాచెదారంసిబ్బందితో తొలంగింపజేశారు. డీఎస్పీ రామానుజం ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్ బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండడంతో వీఐపీ పాస్‌లను జారీ చేయలేదు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెంచికలపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కోదండరామాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మన అమ్మకు మన సారె కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు రాచకొండ నాగేశ్వరరావు మహిళా సంఘం అధ్యక్షురాలు కొలిపాక పూజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి పల్లకీ సేవతో పాటు భాజాభజంత్రీలతో గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక అభిషేకాలు చేసి సారెను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగేశ్వరరావు, సంతోష్, కృష్ణ, భాస్కర్, బాపూజీ, సత్యనారాయణ, రాజన్న, వైకుంఠం, శారద, సుకన్య, వనిత, సరిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు క్రమశిక్షణతో చదవాలని జిల్లా రవాణాశాఖాధికారి రాంచందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాందాస్ పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

రెబ్బెన, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని బెల్లంపల్లి ఏరియా సింగరేణి జీఎం ఎం.విజయ భాస్కర్ తెలిపారు. మంగళవారం పాఠశాల విద్యార్థులు, సిబ్బంది జీఎంను కలిసి పూల మొక్కను బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే రెబ్బెన సిఐ బుద్దె స్వామి, ఎస్సై చంద్రశేఖర్ జీఎంను కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.



బొగ్గు రవాణాను వేగవంతం చేయాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): బొగ్గు రవాణాను వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) సూర్యనారాయణ అన్నారు. కార్పొరేట్ జీఎం(సీహెచ్‌పీ) తిరుమల్‌రావు, శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం ఆయన ఓసీపీని తనిఖీ చేశారు. కార్యక్ర మంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఓసీపీ పీవో టి. శ్రీనివాస్, కార్పొరేట్ డీజీఎం(సీహెచ్‌పీ) కేశవరావు, డీజీఎం(వర్క్‌షాప్) రవీందర్, క్వాలిటీ ఇన్‌చార్జి. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు కట్కూరి సతీష్, మిట్టపల్లి మొగిలి, కలవేన స్వామి, నీరటి, సురేష్, దేవ దామోదర్, ఇందూరి నరేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

శాంతిఖని ఓపెన్‌కాస్టుపై వదంతులు నమ్మవద్దు



మాట్లాడుతున్న ఏరియా జీఎం దేవేందర్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): శాంతిఖని ఓపెన్‌కాస్టుపై వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని మందమర్రిఏరియా జీఎం దేవేందర్ అన్నారు. పట్టణంలోని పాత జీఎం కార్యాలయంలో మంగళవారం శాంతిఖని ఏజెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిఖని భూగర్భ గని పర్యావరణ అనుమతుల కోసమే ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుంద న్నారు. ఓపెన్‌కాస్టు కోసం కాదని ప్రజలు గ్రహించాలన్నారు. శాంతిఖని గని భూగర్భ గని కార్యకలాపాల నిర్వహణ కోసం ఎక్కడ అదనపు స్థలం అవసరం లేదని తెలిపారు. 2018 ఏప్రిల్ 6న కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పు మంత్రితవ్వ శాఖ ప్రకటించిన నియామవళి ప్రకారం పర్యావరణ అనుమతులు తీసుకునేందుకు ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపడు తున్నట్లు తెలిపారు. ఇందు కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్, మం చిర్యాల జిల్లా కలెక్టర్ అనుమతులు పొందినట్లు తెలిపారు. శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టు ఒక భూగర్భ గని మాత్రమే అని, దీని ద్వారా 9 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసే అవకాశాలున్నాయని తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి ఉజ్వల భవిష్యత్ ఉండాలంటే శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టును విస్తరింపజేయాలని సూచించారు. అండర్‌గ్రౌండ్ విధా నంలోనే లాంగ్‌వాల్ టెక్నాలజీ ఉపయోగించి శాంతిఖని గని జీవిత కాలాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు. కొద్ది రోజులుగా గని ఓపెన్‌కాస్టుగా మారుతుందని ప్రచారం జరుగుతుందని, ఇది వాస్తవం కాదని తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసం మార్చి 6న గని ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, శాంతిఖని గని ఏజెంటు కాదిర్, పర్యావరణ అధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబైన బుగ్గ ఆలయం

బెల్లంపల్లిరూరల్ (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి మండ లంలోని కన్నాల గ్రామ సమీపంలో గల బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 25నుంచి 27వరకు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం క్యూలైన్లను, నీడ కోసం టెంట్లను, తాగునీరు తదితర సదుపాయాలను కల్పించారు. జాతరలో వైద్య శిబిరం వైద్య సిబ్బంది నిర్వహించనున్నారు. బెల్లంపల్లి ఏసీపీరవి కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు.



కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం

● బుగ్గ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం..

కన్నాలలోని బుగ్గ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డంవివేక్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు బుగ్గ దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ సహకారంతో బుగ్గ రోడ్డు నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు తీసుకుని రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్వేత, నాయకులు రాంచందర్, సూరి బాబు, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

గర్మిళ్ల, ఫిబ్రవరి 25 (ఆంధ్ర జ్యోతి): వేసవిలో వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్నచోట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పామని, కొన్ని చోట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామన్నారు. మూడు నెలల నుంచి వేసవి కాలం ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిడప మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సబ్‌స్టేషన్లలో సూక్ష్మ లోపాలను గుర్తించడానికి థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను వాడుతున్నామని, సూక్ష్మ లోపాలను వెంటనే సరిచేస్తూ అంతరాయాలు లేకుండా చేస్తున్నామని వివరించారు. వేసవిలో ఎటువంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు.

నేడు పత్తి కొనుగోళ్లు బంద్

తాండూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్ర జ్యోతి) : మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని బుధవారం బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రెండు జిన్నింగు మిల్లుల్లో పత్తి కొనుగోళ్ల బంద్ చేయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలి పారు. ఈనెల 27న తిరిగి యధా విధిగా పత్తికొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతులు గమనించాలని కోరారు.

సన్నాల బోనస్ కోసం పడిగాపులు

- రెండు నెలలు దాటినా జమకాని డబ్బులు
- జిల్లాలో 90శాతం మంది రైతులకు అందని వైనం

5

జాతరకు వేళాయె..



వేలాలలో భక్తులకు ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, (ఇన్‌సెట్‌లో)వేలాలలో వెలిసిన మల్లికార్జున స్వామి



● నేడు వేలాల మల్లన్న జాతర

● పట్నాలు, బోనాలతో మొక్కులు

జైపూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేలాల జాతర ప్రారంభమై మూడురోజులపాటు జరగనుంది. శివరాత్రి రోజున గట్టు మల్లన్నకు భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నీటిని కొత్త కుండలో నింపుకుని గుట్టపైకి కాలినడకన తీసుకువెళ్లి బోనాలు వండి సమర్పిస్తారు. పట్నాలు చెల్లించి రాత్రిపూట జాగారం చేస్తారు. గుట్టపై ఉన్న చెలిమ నీటిని భక్తులకు ప్రసాదంగా పూజారులు అందజేస్తారు. రాత్రి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పెద్ద పట్నం వేస్తారు. భక్తులు నైవేద్యాలు వండి బోనాలను సమర్పిస్తారు.

● జాతరకు ఏర్పాట్లు

మహాశివరాత్రిని పురస్కరించుకుని గుట్ట మల్లన్న, గట్టు మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులు వెళ్లేందేకు క్యూలైన్‌లు, తాగునీటి సౌకర్యాలను కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గుట్టపైన 50 సీసీ కెమెరాలను, డ్రోన్ కెమెరాలను పర్యవేక్షించనున్నట్లు ఏసీపీ తెలిపారు. అత్యవసర సమయాల్లో జైపూర్ ఏసీపీ 8712656548, శ్రీరాంపూర్ సీఐ 8712656549, జైపూర్ ఎస్ఐ 8712656551 లను సంప్రదించాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే భక్తులు జాతరకు రావడానికి మంథని, గోదావరిఖని, మంచిర్యాల, ఆసిఫాబాద్ డిపోల నుంచి బస్సులను ఏర్పాటు చేశారు.



మంచిర్యాలలోని గోదావరి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు

● కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో..

చెన్నూరు: మండలంలోని కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే జాతర ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేయగా, స్పెషల్, సర్వదర్శనానికి బారికేడ్లను నిర్మించారు. ఆలయం ఎదుట భక్తుల నీడ కోసం షామియనాలను ఏర్పాటు చేశారు. మంచినీటి కోసం తాత్కాలిక ట్యాంకులను ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆలయం ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి వరకు లైట్లను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే శివపార్వతుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో రవి పేర్కొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి..

● ముస్తాబైన ఆలయాలు

● మంచిర్యాల గోదావరిలో స్నానాలకు ఏర్పాట్లు

● నీటిని మళ్లించిన అధికారులు

● పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు చెన్నూర్‌లోని కత్తెరశాల ఆలయం, బెల్లంపల్లిలోని బుగ్గ ఆలయాలు శివరాత్రి వేడుకలు సిద్ధమయ్యాయి. జిల్లా కేంద్రంలోని గోదావరిలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గోదావరిలో మంచిర్యాల వైపు నీరు పూర్తిగా ఇంకిపోగా అవతలివైపు నీటి ప్రవాహం ఉంది. దీంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మంగళవారం నది పరిసరాలను పరిశీలించారు. ఎక్స్‌కావేటర్ల సాయంతో గోదావరిలో కాలువ తవ్వడం ద్వారా అటు వైపు ఉన్న నీటిని ఇవతలి ఒడ్డుకు తరలించారు. దీంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఇక్కట్లు తొలగిపోయాయి. అలాగే గోదావరి ఒడ్డున పుష్కర ఘాటు వద్ద కూడా పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించే అవకాశం ఉండడంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నల్లాలు ఏర్పాటు చేశారు. నదీ పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పుణ్యస్నానాలకు వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అధికారులు చర్యలు చేపడుతు న్నారు. మంచి ర్యాలతో పాటు హాజీపూర్ మండ లం ముల్కల్ల వద్ద గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తుల సంఖ్య అధికంగా...

మిగతా 5లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

● రామగుండం సీపీ శ్రీనివాస్

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 25 (ఆంధ్ర జ్యోతి): రామగుండం పోలీసు కమిషనరేట్‌లో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 21లొకేషన్లలో 58 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. అన్నీ పోలింగ్‌స్టేషన్లకు నంబర్ మార్క్, వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేశామన్నారు. 19రూట్ మొబైల్స్, 17స్ట్రైకింగ్ ఫోర్స్, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 7ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ టీములు ఏర్పాటు చేసినట్టు సీపీ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి మొత్తం 78పోలీసు అధికారుల సిబ్బందితో పాటు 560మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163సెక్షన్ అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 25వతేదీ సాయంత్రం 4గంటల నుంచి 28వ తేదీ ఉదయం 8గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100మీటర్ల చుట్టూ ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురు కానీ, అంతకన్నా ఎక్కువమంది గుంపుగా తిరగవద్దన్నారు. ఊరేగింపులు, ధర్నాలు నిషేదం అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

● ఈనెల 27న జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ పరిశీ లించారు. భద్రత పరంగా చేపట్టవలిసిన ఏర్పాట్లను అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం : డీసీపీ భాస్కర్

నస్పూర్(ఆంధ్రజ్యోతి): ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణే లక్ష్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం నస్పూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్‌లో మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బంది సమావేశం జరిగింది. ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద, ఇతర డ్యూటీలు, రూల్ మొబైల్స్ ఇన్‌చార్జి అధికారులకు సూచనలు సలహాలను ఇచ్చారు. డీఆర్‌సీ సెంటర్ నుంచి బ్యాలెట్‌లు పోలింగ్ స్టేషన్‌కు చేరే వరకు, పోలింగ్ ముగిసి డీఆర్‌సీకి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, రూరల్ సీఐ అశోక్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు బంద్



దండేపల్లిలో వైన్ షాప్‌లను సీల్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

లక్షెట్టిపేట/దండేపల్లి/కాసిపేట ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంతో పాటు మండలంలోని పలు వైన్స్‌లకు బార్లను ఎక్సైజ్ అధికారులు మంగళవారం బంద్ చేశారు. దండేపల్లి మండలంలో మేదరిపేటలో రెండు మద్యం షాప్, చిల్కగూడలో ఒక మద్యం షాప్‌లను, కాసిపేట మండలంలోని కొండాపూర్ వద్ద ఉన్న రెండు మద్యం దుకాణాలను అధికారులు మూసి వేయించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎక్సైజ్ ఎస్సై మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 48గంటల పాటు మద్యం దుకాణాలను మూసివేస్తామన్నారు. తిరిగి 27వ తారీకు సాయంత్రం దుకాణాలు తెరుచుకుంటాయని తెలిపారు. మద్యం అక్రమంగా విక్రయాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



● రేపు పోలింగ్

● మార్చి 3న ఓట్ల లెక్కింపు

● జిల్లాలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటలతో ముగిసింది. ఆయా జిల్లాలో మొత్తం 54మంది పట్టభద్రుల విభాగంలో నామినేషన్లు దాఖలు చేయగా టీచర్ ఎమ్మెల్సీ కోసం 16 మంది బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈ నెల 8తో ముగియగా గత 20 రోజులుగా అభ్యర్థులు, వారి మద్దతు దారులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీల పట్టభద్రుల అభ్యర్థులు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, చిన్నమల్లై, అంజిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, స్వతంత్ర అభ్యర్థులు తమకు ఉన్న మార్గాల ద్వారా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ మధ్య పోటీ నెలకొంది.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలు...

రెవెన్యూ డివిజన్	పట్టభద్రుల ఓట్లు	ఉపాధ్యాయ ఓట్లు	పోలింగ్ కేంద్రాలు
మంచిర్యాల	25,632	1,429	42
బెల్లంపల్లి	5,289	235	16
మొత్తం	30,921	1,664	58

● 27న ఎన్నికలు...

ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ ఎన్నికలు ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నాయి. అందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 30,921 మంది ఓటర్లు ఉండగా టీచర్స్ ఎన్నికలకు 1,664 మంది ఓటర్లు ఉన్నారు. కాగా ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నారు. జిల్లాలో సహాయ ఎన్నికల అధికారిగా కలెక్టర్ కుమార్ దీపక్, డివిజన్ స్థాయిలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 229 మంది పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిం చడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కాగా ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను వచ్చే నెల 3వ తేదీన చేపట్టనున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

● లక్షెట్టిపేట (ఆంధ్రజ్యోతి): ఈనెల 27వతేదీన జరగనున్న పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను పట్టణ సీఐ నరేందర్‌తో పాటు తహసీల్దార్ దిలీప్‌కు మార్, ఎస్సై సతీష్ మంగళవారం పరిశీలించారు. ఉపాధ్యాయుల ఓటింగ్ కోసం ఒకటి, పట్టభద్రుల ఓటింగ్‌కోసం మూడు పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేశామని తెలిపారు. 137మంది ఉపాధ్యాయులు, 2352మంది గ్రాజ్యుఏట్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఓటర్లకు పోలింగ్ స్లిప్స్ కూడా అందించామని తెలిపారు.

● దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ సంధ్య రాణి పరిశీలించారు. ఓటు వేయడానికి వచ్చే పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రంలో టెంటు, తాగునీరు, సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయాలని ఆర్ఐ బొద్దుల భూమన్నకు సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

● కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 25 (ఆంధ్ర జ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపుకలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల కోసం 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయల కోసం 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, రాజేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

● ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు తమఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ ఒక ప్రకటనలో సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఇతర సంస్థల్లో పనిచేస్తున్న వారు ఓటు హక్కు వినియోగించుకో వాలన్నారు.



ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల జిల్లా వార్తలు

3 బుధవారం 26 ఫిబ్రవరి 2025

ముస్తాబైన బుగ్గ ఆలయం

బెల్లంపల్లిరూరల్ (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి మండ లంలోని కన్నాల గ్రామ సమీపంలో గల బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 25నుంచి 27వరకు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం క్యూలైన్లను, నీడ కోసం టెంట్లను, తాగునీరు తదితర సదుపాయాలను కల్పించారు. జాతరలో వైద్య శిబిరం వైద్య సిబ్బంది నిర్వహించనున్నారు. బెల్లంపల్లి ఏసీపీరవి కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించ నున్నారు.



కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం

● బుగ్గ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం..

కన్నాలలోని బుగ్గ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డంవివేక్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు బుగ్గ దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ సహకారంతో బుగ్గ రోడ్డు నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు తీసుకుని రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్వేత, నాయకులు రాంచందర్, సూరి బాబు, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

గర్మిళ్ల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): వేసవిలో వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్నచోట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పామని, కొన్ని చోట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామన్నారు. మూడు నెలల నుంచి వేసవి కాలం ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిడప మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సబ్‌స్టేషన్లలో సూక్ష్మ లోపాలను గుర్తించడానికి థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను వాడుతున్నామని, సూక్ష్మ లోపాలను వెంటనే సరిచేస్తూ అంతరాయాలు లేకుండా చేస్తున్నామని వివరించారు. వేసవిలో ఎటువంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు.

నేడు పత్తి కొనుగోళ్లు బంద్

తాండూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని బుధవారం బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రెండు జిన్నింగు మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు బంద్ చేయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలి పారు. ఈనెల 27న తిరిగి యధా విధిగా పత్తికొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతులు గమనించాలని కోరారు.

సన్నాల బోనస్ కోసం పడిగాపులు

● రెండు నెలలు దాటినా జమకాని డబ్బులు 7

● జిల్లాలో 90శాతం మంది రైతులకు అందని వైనం

జాతరకు వేళాయె..





వేలాలలో భక్తులకు ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, (ఇన్‌సెట్‌లో)వేలాలలో వెలిసిన మల్లికార్జున స్వామి

● నేడు వేలాల మల్లన్న జాతర
● పట్నాలు, బోనాలతో మొక్కులు

జైపూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేలాల జాతర ప్రారంభమై మూడురోజులపాటు జరగనుంది. శివరాత్రి రోజున గట్టు మల్లన్నకు భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నీటిని కొత్త కుండలో నింపుకుని గుట్టపైకి కాలినడకన తీసుకువెళ్లి బోనాలు వండి సమర్పిస్తారు. పట్నాలు చెల్లించి రాత్రిపూట జాగారం చేస్తారు. గుట్టపై ఉన్న చెలిమ నీటిని భక్తులకు ప్రసాదంగా పూజారులు అందజేస్తారు. రాత్రి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పెద్ద పట్నం వేస్తారు. భక్తులు నైవేద్యాలు వండి బోనాలను సమర్పిస్తారు.

● జాతరకు ఏర్పాట్లు

మహాశివరాత్రిని పురస్కరించుకుని గుట్ట మల్లన్న, గట్టు మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులు వెళ్లేందేకు క్యూలైన్‌లు, తాగునీటి సౌకర్యాలను కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గుట్టపైన 50 సీసీ కెమెరాలను, డ్రోన్ కెమెరాలను పర్యవేక్షించనున్నట్లు ఏసీపీ తెలిపారు. అత్యవసర సమయాల్లో జైపూర్ ఏసీపీ 8712656548, శ్రీరాంపూర్ సీఐ 8712656549, జైపూర్ ఎస్‌ఐ 8712656551 లను సంప్రదించాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే భక్తులు జాతరకు రావడానికి మంథని, గోదావరిఖని, మంచిర్యాల, ఆసిఫాబాద్ డిపోల నుంచి బస్సులను ఏర్పాటు చేశారు.



మంచిర్యాలలోని గోదావరి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు

● కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో..


చెన్నూరు: మండలంలోని కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే జాతర ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేయగా, స్పెషల్, సర్వదర్శనానికి బారికేడ్లను నిర్మించారు. ఆలయం ఎదుట భక్తుల నీడ కోసం షామియనాలను ఏర్పాటు చేశారు. మంచినీటి కోసం తాత్కాలిక ట్యాంకులను ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆలయం ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి వరకు లైట్లను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే శివపార్వతుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో రవి పేర్కొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి..

● ముస్తాబైన ఆలయాలు
● మంచిర్యాల గోదావరిలో స్నానాలకు ఏర్పాట్లు
● నీటిని మళ్లించిన అధికారులు
● పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు చెన్నూర్‌లోని కత్తెరశాల ఆలయం, బెల్లంపల్లిలోని బుగ్గ ఆలయాలు శివరాత్రి వేడుకలు సిద్ధమ య్యాయి. జిల్లా కేంద్రంలోని గోదావరిలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గోదావరిలో మంచిర్యాల వైపు నీరు పూర్తిగా ఇంకిపోగా అవతలివైపు నీటి ప్రవాహం ఉంది. దీంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మంగళవారం నది పరిసరాలను పరిశీలించారు. ఎక్స్‌కావేటర్ల సాయంతో గోదావరిలో కాలువ తవ్వడం ద్వారా అటు వైపు ఉన్న నీటిని ఇవతలి ఒడ్డుకు తరలించారు. దీంతో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ఇక్కట్లు తొలగిపోయాయి. అలాగే గోదావరి ఒడ్డున పుష్కర ఘాటు వద్ద కూడా పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించే అవకాశం ఉండడంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నల్లాలు ఏర్పాటు చేశారు. నదీ పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పుణ్యస్నానాలకు వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అధికారులు చర్యలు చేపడుతు న్నారు. మంచి ర్యాలతో పాటు హాజీపూర్ మండ లం ముల్కల్ల వద్ద గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తుల సంఖ్య అధికంగా...

మిగతా 5లో



ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

● రామగుండం సీపీ శ్రీనివాస్

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీసు కమిషనరేట్‌లో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 21లొకేషన్లలో 58 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. అన్నీ పోలింగ్‌స్టేషన్లకు నంబర్ మార్క్, వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేశామన్నారు. 19రూట్ మొబైల్స్, 17స్ట్రైకింగ్ ఫోర్స్, 5 స్పెసల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 7ఎఫ్‌ఎస్‌టీ, వీఎస్‌టీ టీములు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి మొత్తం 78పోలీసు అధికారుల సిబ్బందితో పాటు 560మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25వతేదీ సాయంత్రం 4గంటల నుంచి 28వ తేదీ ఉదయం 8గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100మీటర్ల చుట్టూ ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురు కానీ, అంతకన్నా ఎక్కువమంది గుంపుగా తిరగవద్దన్నారు. ఊరేగింపులు, ధర్నాలు నిషేధం అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

●ఈనెల 27న జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ పరిశీ లించారు. భద్రత పరంగా చేపట్టవలిసిన ఏర్పాట్లను అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం : డీసీపీ భాస్కర్

నస్పూర్(ఆంధ్రజ్యోతి): ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణే లక్ష్యమని మంచిర్యాల డీపీసీ భాస్కర్ అన్నారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం నస్పూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్‌లో మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బంది సమావేశం జరిగింది. ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద, ఇతర డ్యూటీలు, రూల్ మొబైల్స్ ఇన్‌చార్జి అధికా రులకు సూచనలు సలహాలను ఇచ్చారు. డీఆర్‌సీ సెంటర్ నుంచి బ్యాలెట్‌లు పోలింగ్ స్టేషన్‌కు చేరే వరకు, పోలింగ్ ముగిసి డీఆర్‌సీకి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, రూరల్ సీఐ అశోక్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు బంద్



దండేపల్లిలో వైన్ షాప్‌లను సీల్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

లక్షెట్టిపేట/దండేపల్లి/కాసిపేట ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంతో పాటు మండలంలోని పలు వైన్స్‌లకు బార్లను ఎక్సైజ్ అధికారులు మంగళవారం బంద్ చేశారు. దండేపల్లి మండలంలో మేదరిపేటలో రెండు మద్యం షాప్, చిల్కగూడలో ఒక మద్యం షాప్‌లను, కాసిపేట మండలంలోని కొండాపూర్ వద్ద ఉన్న రెండు మద్యం దుకాణాలను అధికారులు మూసి వేయించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎక్సైజ్ ఎస్సై మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 48గంటల పాటు మద్యం దుకాణాలను మూసివేస్తామన్నారు. తిరిగి 27వ తారీకు సాయంత్రం దుకాణాలు తెరుచుకుంటాయని తెలిపారు. మద్యం అక్రమంగా విక్రయాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



● రేపు పోలింగ్
● మార్చి 3న ఓట్ల లెక్కింపు
● జిల్లాలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయం త్రం 5గంటలతో ముగిసింది. ఆయా జిల్లాలో మొత్తం 54మంది పట్టభద్రుల విభాగంలో నామినేషన్లు దాఖలు చేయగా టీచర్ ఎమ్మెల్సీ కోసం 16 మంది బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈ నెల 8తో ముగియగా గత 20 రోజులుగా అభ్యర్థులు, వారి మద్దతు దారులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీల పట్టభద్రుల అభ్యర్థులు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, చిన్నమల్లై, అంజిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, స్వతంత్ర అభ్యర్థులు తమకు ఉన్న మార్గాల ద్వారా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ మధ్య పోటీ నెలకొంది.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలు...

రెవెన్యూ డివిజన్	పట్టభద్రుల ఓట్లు	ఉపాధ్యాయ ఓట్లు	పోలింగ్ కేంద్రాలు
మంచిర్యాల	25,632	1,429	42
బెల్లంపల్లి	5,289	235	16
మొత్తం	30,921	1,664	58

● 27న ఎన్నికలు...

ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ ఎన్నికలు ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నాయి. అందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 30,921 మంది ఓటర్లు ఉండగా టీచర్స్ ఎన్నికలకు 1,664 మంది ఓటర్లు ఉన్నారు. కాగా ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నారు. జిల్లాలో సహాయ ఎన్నికల అధికారిగా కలెక్టర్ కుమార్ దీపక్, డివిజన్ స్థాయిలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 229 మంది పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిం చడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కాగా ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను వచ్చే నెల 3వ తేదీన చేపట్టనున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

● లక్షెట్టిపేట (ఆంధ్రజ్యోతి): ఈనెల 27వతేదీన జరగనున్న పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను పట్టణ సీఐ నరేందర్‌తో పాటు తహసీల్దార్ దిలీప్‌కు మార్, ఎస్సై సతీష్ మంగళవారం పరిశీలించారు. ఉపాధ్యాయుల ఓటింగ్ కోసం ఒకటి, పట్టభద్రుల ఓటింగ్‌కోసం మూడు పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేశామని తెలిపారు. 137మంది ఉపాధ్యాయులు, 2352మంది గ్రాజ్యుఏట్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఓటర్లకు పోలింగ్ స్లిప్స్ కూడా అందించామని తెలిపారు.

● దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ సంధ్య రాణి పరిశీలించారు. ఓటు వేయడానికి వచ్చే పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రంలో టెంటు, తాగునీరు, సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయాలని ఆర్ఐ బొద్దుల భూమన్నకు సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

● కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపుకలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల కోసం 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయల కోసం 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, రాజేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

● ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు తమఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ ఒక ప్రకటనలో సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఇతర సంస్థల్లో పనిచేస్తున్న వారు ఓటు హక్కు వినియోగించుకో వాలన్నారు.



ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్

